



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 1 సెప్టెంబర్ 2025 6 పేజీలు

## వరదలతో ప్రజలు అల్లాడుతుంటే
# బీజేపీ ఏం చేస్తుంది

### - సీఎం రేవంత్‌రెడ్డికి నివేదిక అందిస్తాం - ఎమ్మెల్సీ విజయశాంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిలో ప్రజలు వరదలతో అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ప్రశ్నించారు. ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్. శంకర్ నాయక్ బల్మూరి వెంకట్‌లతో కలిసి ఆదివారం కామారెడ్డి పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని వరద ముంపునకు గురైన జీఆర్ కాలనీ. కౌండిన్య, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో పర్యటించారు. జీఆర్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరదలకు గల కారణాలపై ఆరా తీశారు. వరదతో తీవ్రంగా నష్టపోయామని బాధిత కుటుంబాలు ఎమ్మెల్సీల బృందం ముందు కన్నీటి (మిగతా 2లో)





## పంట నష్ట వివరాలను త్వరగా సేకరించి
# బాధిత రైతులకు న్యాయం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పంట నష్టం వివరాలను త్వరగా సేకరించి బాధిత రైతులకు త్వరగా పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ రాజంపేట మండలంలో పర్యటించారు. జిల్లాలో వరుసగా కురిసిన వర్షాల ప్రభావంతో రాజంపేట మండలంలో జరిగిన పంట నష్టాన్ని మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. మండల వ్యాప్తంగా పంట నష్టం వివరాలను త్వరగా సేకరించి రైతులకు నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించడం జరిగింది. దెబ్బతిన్న రాజంపేట మండల కేంద్రం నుండి ఆరుగొండ గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలించి దాని మరమ్మత్తు చేయాలనీ రోడ్డు, భవనాల శాఖ అధికారులకు చెప్పడంతో మరమ్మత్తు పనులు వేగవంతం జరిగేలా ఆర్అండ్‌బి శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. అలాగే మండలంలో దెబ్బతిన్న ఇండ్ల వివరాలను (మిగతా 2లో)

## వరదల వల్ల దెబ్బతిన్న
# రైళ్ల పునరుద్ధరణ

### - రెండు రోజులుగా నిలిపి వేసిన రైళ్లు
### - దేవగిరి కాచిగూడ రైళ్ల ప్రారంభం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో కుంభ వృష్టి వర్షాలకు తలమడ్లలో తెగిన రైలు పట్టాలకు రెండు రోజులుగా బంద్ ఉన్న రైళ్లను అత్యధిక కార్మికులతో శనివారం నాడు రాత్రింబవళ్లు శ్రమించి (మిగతా 2లో)



## జిల్లాలో 30, 30(ఎ)
# పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్‌పి. రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ( సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పార్టీల కతీతంగా ఎవరైనా సరే సభలు సమావేశాలు నిర్వహిస్తే అనుమతి తప్పనిసరి లేని యెడల చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.

## పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున
# పరిహారం అందించాలి

### - కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల జిల్లా కేంద్రంలో కురిసిన భారీ వర్షాలకు వరదలపై మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ మీడియా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంప గోవర్దన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పర్యటనలు, పరామర్శలు ముఖ్యం కాదు, సహాయం చేయడం, వారిని అందుకోవడం ముఖ్యమని అన్నారు. భారీ వర్షాలకు కామారెడ్డి నియోజకవర్గంలో నాలుగు మంది చనిపోయారని అన్నారు. వాతావరణ శాఖ, అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే ఇంత ఘోరం, ఇంత ప్రమాదం జరిగి ఉండేది కాదని అన్నారు. వరద బాధిత కుటుంబాలకు కనీసం పునరావాసం కల్పించలేదని అన్నారు. మంత్రి సీతక్క తూతూ మంత్రంగా వరద బాధిత ప్రాంతంలో పర్యటించారు. వారికి ఎలాంటి సహాయం చేయలేదని అన్నా రు. జిల్లా కలెక్టర్ ఒక్కో కుటుం బానికి చేసిన 11,500 రూపాయల సహాయం బాధిత కుటుంబాలకు ఏమాత్రం (మిగతా 2లో)



# వరదలతో ప్రజలు అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పర్యంత మయ్యారు.వరదల్లో సర్వం కోల్పోయామని, ప్రాణాలతో బయట పడ్డామని చెప్పుకున్నారు. తమ విలువైన వస్తువులు, సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తడిసి ముద్దయ్యాయన్నారు. వరదల సమయంలో డాబాలు, ట్యాంకులపై ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నామని ఆవేదన వెలిబుచ్చారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని విజయశాంతి బాధిత కుటుంబాలను ఓదార్చారు. జీఆర్ కాలనీలో దాదాపు రెండు గంటల పాటు విజయశాంతి పర్యటించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్?ను వరద నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వసతులు, సహాయంపై ఆరా తీశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి తో అత్యధిక ప్యాకేజీ ఇవ్వాలని కోరతాం. 2018 ఎన్నికల సమయంలో కామారెడ్డికి ప్రచారం నిమిత్తం వచ్చానని, అప్పుడున్న కామారెడ్డి, ఇప్పుడున్న కామారెడ్డిని చూస్తే బాధేస్తుందని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఒక్కో ఆడబిడ్డ వారి పరిస్థితి చెబుతుంటే ఏం మాట్లాడాలో అర్థం కాలేదన్నారు. కాలనీ వాసుల పరిస్థితి చూసి కన్నీళ్లు వచ్చాయన్నారు. ఈ పరిణామం ఎవరూ ఉహించనిదని పేర్కొన్నారు. ప్రజల బాధ కళ్లారా చూశాక వారు అనుకున్న దానికన్నా ఎక్కువే ప్రభుత్వం ఇచ్చేలా చూస్తామన్నారు. ప్రజలు ఇంతలా అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తోందని విజయశాంతి ప్రశ్నించారు. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలను ఇక్కడి ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో కేంద్రమే ముందుకు వచ్చి నష్టపరిహారం ఇస్తామని చెప్పాల్సిందని విజయశాంతి పేర్కొన్నారు. బీజేపీ ప్రతినిధులను ప్రజలు గెలిపించింది జాలీగా కూర్చోవడానికి కాదని ఫైర్ అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే తమకు ఇప్పటివరకు కనిపించలేదని కాలనీవాసులు చెబుతున్నారన్నారు.

**- సినిమా ఇండస్ట్రీ నుంచి కూడా ముందుకు రావాలి.**

బఫర్ జోన్?పై విలేకరులు ప్రశ్నించగా గతంలో చేసిన తప్పుల వల్లే ఇళ్లలోకి నీళ్లు వచ్చాయన్నారు. మళ్లీ ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీలకు అతీతంగా వరద ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు తలా ఒక చేయి వేయాలని కోరారు. సినిమా ఇండస్ట్రీ నుంచి కూడా సహాయం చేయడానికి ముందుకు రావాలని సూచించారు.

**- నష్టంపై నివేదిక ఇవ్వడానికే వచ్చాం**

కామారెడ్డిలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని, ఇక్కడి పరిస్థితులను పరిశీలించి నష్టంపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం కోసమే తాము వచ్చామని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ప్రజలను ఆదుకునేందుకు అధికారులు చాలా కష్టపడ్డారని కితాబిచ్చారు. తమ పార్టీ నాయకులు ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, ప్రజల అభివృద్ధి కోసం అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తుందన్నారు.

**- భరోసా ఇవ్వాల్సింది పోయి ప్రజల్ని తప్పు పడతారా..**

వరదల్లో ఇబ్బందులకు గురైన ఎమ్మెల్యే ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి ప్రజలనే తప్పు పడతారా అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. వరదల విషయంలో రాజకీయం చేయొద్దని తాము అనుకున్నామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయాలకు తెరలేపాయన్నారు. ప్రజలను తప్పుపట్టేలా ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికావని పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని గుర్తు చేశారు. తాము ప్రజలకు ధైర్యం చెప్పడానికే వచ్చామని, వారికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.

**- శాసన మండలిలో చర్చిస్తాం..**

కామారెడ్డి వరద ఘటనపై ఛైర్మన్ అనుమతి తీసుకుని శాసన మండలిలో ప్రత్యేకంగా చర్చిస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కామారెడ్డికి ఇలాంటి పరిస్థితుల్లో తాము రావాల్సి వస్తుందని కలలో కూడా ఉహించలేదన్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన వారికి లాస్ అసెస్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి అత్యధిక పరిహారం అందించే ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. కామారెడ్డిలో ఇద్దరు లెజెండ్లను కాదని వెంకట రమణారెడ్డిని గెలిపిస్తే కామారెడ్డి ప్రజలనే ఆయన దోషులుగా చూపిస్తూ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో ఆయనకు అత్యధిక ఓట్లు రాలేవా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా కాకుండా తెలంగాణ మంత్రులుగా మాట్లాడతారని విమర్శించారు. కేంద్రాన్ని రూ.10వేల కోట్లు అడిగితే రూ.10 కోట్లు కూడా ఇస్తారన్న నమ్మకం లేదన్నారు. గుజరాత్?లోని సబర్మతి కడితే దానిపై రూ.వేల కోట్లు ఖర్చు చేస్తారని విమర్శించారు. గణపతి బొప్పా మోరియా కావాలయ్యా యూరియా అని మాట్లాడే బీఆర్ఎస్?కు కామారెడ్డి వద్దా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీలు గిరిజ షెట్కార్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్, గొడుగుల శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రవి జ్ఞాపకార్థంగా విద్యార్థినిలకు పెన్నులు, పుస్తకాలు,పండ్ల పంపిణీ

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన సుంకేట రవి అనే విద్యార్థి తన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి( 2016,17) బ్యాచ్ ఉన్నత విద్యనాభ్యంచడానికి ఆస్ట్రేలియా వెళ్ళిడు అక్కడ ఐదు సంవత్సరాలు ఆస్ట్రేలియాలో ఎమ్మెస్సీ గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకొని సొంత గ్రామానికి వచ్చాడు. వచ్చినా కొన్ని రోజులకు బయటకు వెళ్లి ద్విచక్ర వాహనం పై తిరిగి తన ఇంటికి వస్తుండగా లారీ ఢీకొని అక్కడికక్కడే రవి మృతి చెందాడు. ఈ రోజుకి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా రవి జ్ఞాపకార్థంగా అతని తోటి స్నేహితులు బంధువులు కలిసి,ఆదివారం రోజు కమ్మర్ పల్లి కస్తూర్బా హాస్టల్ విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఇక నుండి ప్రతి సంవత్సరం అతని జ్ఞాపకార్థం కొనసాగుతాయని రవి తోటి, స్నేహితులు, బంధువులు, మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో వేముల సాయి రెడ్డి జైడి బాలకృష్ణ కొమ్ముల మైపాల్, బద్దం రాజేష్,జడల జితేందర్,జడల మణికంఠ, అఖిల్ రోహిత్ స్వామి మరియు అతని బంధుమిత్రులు పాల్గొన్నారు.



## ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు.

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర)లో 36సంవ త్సరాల పాటు ఉపాధ్యాయునిగా సేవలందించిన ఏశాల సత్యనారాయణ ఆదివారం ఉద్యోగ విరమ ణచేశారు.ఈ సందర్భంగా ఆయనకు పూర్వ విద్యార్థు లుఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయునిగా ఎన్నో తరాల విద్యార్థులకు జ్ఞానం పంచి,వారి జీవితాలలో వెలుగులు నింపిన సత్యనారాయణను టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు కలిసి పూలబొకే అందజేసి, షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన చేసిన అంకితభావం, కృషి,మార్గదర్శ కత్వం తమ జీవితాలను సాఫల్య పరిచిందని విద్యార్థులు గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని నిలబెట్టిన సత్యనారాయణ లాంటి ఉపాధ్యాయు లు అరుదుగా ఉంటారన్నారు . కార్యక్రమంలో ఫెరోజ్, ఆతీఫ్ అజీమ్, సజ్జద్, కృష్ణ, అన్వర్, భూమయ్య, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పరిశీలించిన ఆర్డీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం లోని సజ్జన్పల్లి గ్రామ సమీపంలో ఆదివారం బ్రిడ్జి పనులను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసిం హారెడ్డి పరిశీలించారు.మొన్న కురిసిన భారీ వర్షాలకు కొట్టుకపోయిన బ్రిడ్జి పనులను ఆర్,అండ్,బి అధికారులు చేపట్టారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి అట్టి పనులను పర్యవేక్షించారు.వీరి వెంట లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, నాయకులు నగేష్,రాజేశ్వర్ గౌడ్, తదితరులున్నారు.

## పంట నష్ట వివరాలను త్వరగా సేకరించి బాధిత రైతులకు న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

త్వరగా సేకరించి నివేదిక అందించాలని, ఇనాంతండా వద్ద చేపట్టిన రోడ్డు మరమత్తు పనులను వేగవంతం చేయాలని, గ్రామాలలో ఎలాంటి పారిశుధ్య సమస్య రాకుండా రెగ్యులర్గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారం ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి ఆర్డిఓ వీణ, ఆర్ అండ్ బి ఈఈ మోహన్, వ్యవసాయ శాఖ ఏడి అపర్ణ, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి, ఆర్ అండ్ బి, వ్యవసాయ రెవెన్యూ వన్ గ్రామపంచాయతీ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వరదల వల్ల దెబ్బతిన్న రైళ్ల పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరించారు. రైల్వే శాఖ అత్యధిక కార్మికులతో ఆరు జెసిబి లతో రెండు రోజులు శ్రమించి తలమడ్ల తిప్పాపూర్ మధ్య దెబ్బతిన్న రైలు పట్టాలను పునరుద్ధరించి రిపేరు చేశారు. శనివారం నాడు దేవగిరి ఎక్స్ప్రెస్,కాచిగూడ, నిజామాబాద్ రైళ్లను పునరుద్ధరించారు. ఆదివారం నుండి అన్ని రైలు పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.గత రెండు రోజులుగా నిలిపివేసిన రైళ్లను దారి మళ్లించిన రైళ్లు కామారెడ్డి నిజామాబాద్ కామారెడ్డి సికింద్రాబాద్ మార్గంలో తిరిగి ప్రారంభం కావడంతో రైల్వే ప్రయాణికులు రైలు ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. దీంతో అధికారులు ఊపిరిపిల్చుకున్నారు.

## పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

సరిపోతుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట నష్టం చాలా జరిగిందని, పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్ట పరిహారం అందజేసి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నియోజికవర్గంలో పెద్ద ఎత్తున ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ రోడ్లకు నష్టం జరిగిందని, వాటిని యుద్ధప్రాతిపదికన నిర్మించాలని అన్నారు. నిన్న మీడియా సమావేశంలో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే రమణా రెడ్డి ప్రజల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని, స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి రమణా రెడ్డి ఓ ప్రజా ప్రతినిధి గా అలా మాట్లాడ కూడదని అన్నారు. ప్రజా ప్రతినిధి తనకు చేతనైన సహాయం చేయాలి తప్ప బాధితులదే తప్పని మాట్లాడడం సరైంది కాదని అన్నారు. కామారెడ్డి పెద్ద చెరువు అలుగు ప్రాంతం బఫర్ జోన్లో ఇళ్లకు అనుమతులు ఇవ్వడం అధికారులదే తప్పని అన్నారు. బాధిత కుటుంబాలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది, వారికి మా పార్టీ తరపున చేతనైన సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్.ఎస్ నాయకులు నల్లవెల్లి అశోక్, కుంభాల రవి, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి బలవంత రావు, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఆచన్‌పల్లి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలో ఆచన్ పల్లి, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, ఆచన్ పల్లి శాఖ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్కైన బోధన్, సాలూర పక్కన ఉన్న మందర్నా, హున్సా, ఖాజాపూర్ గ్రామాల్లో సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ గ్రామాలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. క్లబ్ సభ్యులు ఈ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో కూడిన 100 ప్యాకెట్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఇంటర్నేషనల్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ బసవేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, విపత్తు సమయాల్లో ప్రజలకు అండగా ఉండటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సహాయం వరద బాధితులకు కొంతవరకు ఉపశమనం కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# తెల్ల రవన్న యువసేన ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**సూర్య బాన్సువాడ**

గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం మాత్రమే కాకుండా,స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు ముందుకు వస్తే ఎంతటి మార్పు సాధ్యమవుతుందో మరోసారి స్పష్టమైంది. కోటగిరి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం ప్రాంగణం లో తెల్ల రవన్న యువసేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతల సమన్వయంతో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు .కోటగిరి మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించి,వైద్యసేవలు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు,గ్రామీణ ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

**నిపుణులతో వైద్య సేవలు..**

అమృత ట్రూ లైసెన్స్ ఆసుపత్రి (బోధన్) సహకారంతో నిర్వహించిన శిబిరంలో ఆర్థోపెడిక్ నిపుణుడు డా. ఎం.వి.ఎస్. సుధాకర్, జనరల్ ఫిజీషియన్ డా. షేక్ షావలి, పీడియాట్రిక్ వైద్యులు డా. విఘ్నేశ్వర్ తమ సేవలను అందించారు. లయన్స్ కమిటీ ఆసుపత్రి వైద్యులు




గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహిం చారు. సుమారు 300 మంది రోగులను పరీక్షించి, ఉచితంగామందులు పంపిణీచేశారు. వృద్ధులు, చిన్నారులు అధిక సంఖ్యలోవచ్చి వైద్యపరీక్షలు చేయించు కోవడం విశేషం.

**ప్రజల స్పందన...**

శిబిరానికి హాజరైన ప్రజలు నిర్వాహకులను అభినందించారు.గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా నిర్వహిస్తే,చిన్న సమస్యలు పెద్ద వ్యాధులుగా మారకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.తెల్ల రవన్న యువసేన నాయకులు మాట్లాడుతూ.ప్రజా ఆరోగ్యం కోసం ఎప్పటికప్పుడు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రజలకు అవసరమైనప్పుడు పార్టీ, యువసేన ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్, మోరే కిషన్, సమీర్, శ్యాంసుందర్ గౌడ్, శంకర్ గౌడ్, నజీర్, కప్ప సంతోష్, అరుణ్ గౌడ్, చిన్న అరవింద్, గౌతమ్, గంగా ప్రసాద్ గౌడ్, యోగేష్, మహేష్ రెడ్డి, రుద్రాంగి సందీప్, డాన్ రాజు, మేత్రి గంగాధర్, రహీం, గూడు దామరంచ సంతోష్, వర్షిత్, బుట్టి సాయి తేజ, బర్ల అర్పిత్, వడ్ల ఉమాకాంత్, వల్లభాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు హనుమంతరావు పటేల్, పెద్దకాపు శ్రీకాంత్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు సాయిలు, నాయకులు కాముట్ల సాయిలు, మస్కుల గంగారాం, పుష్కల సాయిలు, మస్కుల సాయిలు, దత్తు, మల్కయ్య, ఉషం, వడ్డెయ్య, శ్రీగంధం గంగారాం, శ్రీగంధం చిన్న గంగారాం, కొప్పుల సాయిలు, కొప్పుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామ ప్రధాన రహదారి గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బ తిని, రాకపోకలు పూర్తిగా ఆగిపో యాయి. ఈ సమస్యను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులతో చర్చించి ఆదివారం నుంచే రహదారిపై మొరం పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ ముఖ్య నిర్ణయంతో తిమ్మారెడ్డి సహా పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకల సమస్యకు తక్షణ ఉపశమనం లభించింది. ప్రజల సమస్యలను పక్కా పరిష్కారం చేయడంలో చూపిన చురుకుదనానికి గ్రామస్థులు ఎమ్మెల్యే మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి సమస్యను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించారు. వీరితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణ చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులను తీర్చినందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే గ్రామ సమస్యలపై ఎప్పుడూ అండగా నిలిచే మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సహకారం మరువలేనిది గ్రామస్తులు తెలిపారు.

## నేరాలు అదుపు చేయడానికి సీసీ కెమెరాలు

**సూర్య మోపాల్**

పెరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి ఆధునిక సాంకేతికతతో కూడిన సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. మోపాల్ (నాలుగు, ప్రెసిడెన్సీ పాఠశాల వద్ద (రెండు), వడ్డెర కాలనీ లో (మూడు) ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఏర్పాటుకు సహకరించిన వారిని అభినందించారు. సౌత్ సీఐ సురేష్ కుమార్, ఎస్ ఎచ్ వో సుస్మిత, మోపాల్ ఇటుక బట్టి అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు.

## నస్రుల్లాబాద్‌లో బీఆర్ఎస్ నేతల పర్యటన

**- బాధితులకు ఆర్థిక సాయం**

**సూర్య నసురుల్లాబాద్.**



నస్రుల్లాబాద్ మండలంలో ఆదివా రం బీఆర్ఎస్ పార్టీ నేతలు పలు గ్రామాలను సందర్శించి బాధితులను పరామర్శిం చారు.బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ షేక్ జుబేర్,ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పర్యటన జరిగింది.అకాలవర్షాల వల్ల నష్టపోయిన నెమలి గ్రామ ముంపు బాధితులను పరామర్శిం చారు.ఒక్క కుటుంబానికి రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.తక్షణమే నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోకు ఫోన్ చేసి కోరారు.నాచుపల్లి గ్రామంలో వర్షాల కారణంగా కూలిపోయిన ఇల్లు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిర్మించాలం టూ డిమాండ్ చేశారు.నాలుగుకుటుం బాలకు ఒక్కొక్కరికి రూ.3,000 చొప్పున అందజే శారు.మొత్తంగా 30 కుటుంబా లకు 3,000 చొప్పున సహాయం చేశారు. నస్రుల్లాబాద్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మేదరి రాములు వారం రోజుల క్రితం మరణించడంతో ఆయన కుటుం బాన్ని పరామర్శించి 5,000 ఆర్థిక సహాయంఅందజేశారు.భవిష్యత్తులో పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలోబాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మన్ షేక్ జుబేర్,మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాస రావు, మండల నాయకు లు గుడిసెల నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, అల్లం రాములు, శంకర్, దత్తు, లక్ష్మణ్, భూమయ్య, రాజు, రమేష్, షఫీ, గంగాధర్, సాయిలు,అంబర్ సింగ్,ఎజాస్, మాధవరెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దు బ్రిడ్జి ధ్వంసం - రాకపోకలు లేవు


**సూర్య రెంజల్**



అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైనటువంటి కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదిపై ఉన్నటువంటి బ్రిడ్జి ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గత నాలుగైదు రోజుల నుండి కురిసిన వర్షాలకు భారీ ఎత్తున గోదావరి ఉగ్రరూపంతో నిండుగా ప్రవహిస్తూ ఉండడంతో గత నాలుగైదు రోజుల నుండి ఇరు రాష్ట్రాలకు రాకపోకలు లేకపోవడం జరిగింది. ఆదివారం గోదావరి తల్లి శాంతించడంతో నది ప్రవాహం తగ్గుముఖంగా ప్రవహిస్తూ ఉంది. నదిపై ఉన్నటువంటి బ్రిడ్జి భారీ ఎత్తున ధ్వంసం కావడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు లేవు. అధికారులు పర్యవేక్షణ చేసి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని రెండు రాష్ట్రాల ప్రయాణికులు కోరుతున్నారు.

## మహిళా యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామంలో రాజారపు మహిళా యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిఏటా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించామని అన్నారు. అనంతరం ప్రతి ఏటా వినాయకుడు పూజలు చేయడం వల్ల మాకు శుభాలు కలుగుతున్నాయని నివిగ్రహ దాత రాజారపు శ్రీవాణి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కురుమ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో కురుమ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామంలో ప్రతి ఏడు లాగే ఈ సంవత్సరం కూడా కులస్తులం అందరం కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు మేత్రి సాయిలు, గౌరవ అధ్యక్షులు గంగొండ, గణేష్ మండపం అధ్యక్షులు పర్సు రవి, ఉపాధ్యక్షులు మల్లేష్, భాస్కర్, సాయి, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న యువకులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు గ్రామానికి చెందిన యువకులు బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే బీర్కూర్ పట్టణ కేంద్రానికి చెందిన జుక్కంటి మల్లేష్ కుమారుడు క్రాంతికి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తమై బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న కుటుంబానికి తమ స్తోమత మేరకు ఆస్పత్రిలో చూపిన్చిన మిగతా డబ్బుల కొరకు బాధిత కుటుంబానికి శశికాంత్, వేమూరి నాని సోషల్ మీడియా వేదికగా యువతకు ఆర్థిక సహాయం చేయాలని సూచించగా యువత అందరూ కలిసి 46,300 రూపాయలు కూడాపెట్టి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబం సహాయం చేసిన యువతకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ, కొరిమేరఘు, యాట వీరేశం, పృథ్వి, భూమయ్య, ధర్మతేజ, మదన్ తదితరులు ఉన్నారు.

## ముందస్తు అరెస్ట్..

**సూర్య- నవీపేట్**




బిజెపి, బిజెవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అవమానకర రాజకీయాలకు వ్యతిరేకంగా ఆదివారం జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బీజేవైఎం జిల్లా కార్యదర్శి మైసరాద, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్ లను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ. బీహార్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ మరియు ఆయన తల్లి గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఇది వ్యక్తిగత అవమానమే కాకుండా భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలను అవమానించినట్లేనని, కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. తల్లిని అవమానిస్తే దేశం సహించదని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకొని రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో అనాగరిక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# ఫారెస్ట్ భూములను చదును చేస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్

**సూర్య కమ్మర్ పల్లి**

అటవీ భూములను చదును చేస్తున్న మూడు బ్లేడ్ ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు కమ్మర్ పల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.రవీందర్ నాయక్ ఆదివారం వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమ్ నగర్, సెక్షన్: మానాల,రేంజ్ : చందుర్తి మల్యాల అడవి యందు అక్రమంగా మూడు మూడు బ్లేడ్ ట్రాక్టర్లు పోడు వ్యవసాయం చేయడానికి అడివి యందు అక్రమంగా దున్నుతున్నారని శనివారం అర్ధరాత్రి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు చందుర్తి మల్యాల రేంజ్ సిబ్బంది వాటిని పట్టుకోవడానికి రిజర్వ్ అడవి లోపలికి వెళ్లగా అట్టి ట్రాక్టర్లు అటవీ అధికారులను చూసి పారిపోయే క్రమంలో భీమ్ నగర్ వైపు వచ్చి బురదలో దిగబడి పోవడం జరిగిందని,రాత్రి సమయంలో పారెస్ట్ సిబ్బంది అక్కడనే ఉండి 3 బ్లేడు ట్రాక్టర్లను జెసిబి తీసుకొని వచ్చి దాని సహాయంతో అట్టి



ట్రాక్టర్లను బయటికి తీసుకొని వస్తున్న క్రమంలో గైది గుట్ట తండా అక్రమ పోడు దారులు ట్రాక్టర్లను రేంజ్ కార్యాలయమునకు తీసుకొని వెళ్లకుండా అడ్డగించగా భీమ్ గల్ పోలీస్ వారి సహాయంతో,సి హెచ్ మల్యాల్ రెంజ్ సహాయంతో కమ్మర్ పల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయనికి తీసుకొని వచ్చి పెట్టినట్లు తెలిపారు. ఇప్పుడు పోడు జరిగిన ప్రదేశం ను పరిశీలించి అది కమ్మర్ పల్లి రేంజ్ పరిధిలోకి వస్తుందా లేదా చందుర్తి మల్యాల రేంజ్ పరిది లోకి వస్తుందా అని పరిశీలించి ఫారెస్ట్ లో అక్రమంగా పోడు వ్యవసాయం చేసిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, అదేవిధంగా అడవి అనేది అందరికీ ముఖ్యం కావున అడవి యందు అక్రమంగా ఎవరైనా పోడు వ్యవసాయానికి పాల్పడినచో వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.మూడు కేసులు నమోదైనచో వారిపై పిడి యాక్ట్ కూడా నమోదు చేయబడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్ఉద్దీన్,ఎఫ్ ఆర్ ఓ చందుర్తి మల్యాల),ఎండి అజీముద్దీన్,ఎఫ్ ఎస్ ఓ మల్యాల), పల్లె శ్రీనివాస్,ఎఫ్ ఎస్ ఓ కోనరావుపేట్ ),ఏ. మౌనిక, ఎఫ్ బిఓ మల్యాల,కె సుదర్శన్, ఎఫ్ బి ఓ నిమ్మపల్లి ,బాలకృష్ణ ఎఫ్ బి ఓ రుద్రంగి ,భీమ్ నగర్ నార్త్ సెక్షన్ బి.భూమయ్య సెక్షన్ ఆఫీసర్,సాగర్ బీట్ ఆఫీసర్, జి.గణేష్ బేస్ క్యాంప్,ఎల్.రమేష్ బేస్ క్యాంప్,బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోయాకు 70 వేలు, వరికి 30 వేల నష్టపరిహారాన్ని అందించాలి

## - ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్

**సూర్య రెంజల్**

భారీ స్థాయి వరద రావడంతో నష్టపోయినటువంటి సోయ పంటకు 70000, వరి పంటకు 30 వేల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం రెంజల్ మండలంలోని బోర్గం తాడిబిలోలి, నీలా, కంద కుర్తి గ్రామాలలో పంట భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ...భారీ స్థాయి వరద రావడం రైతులు చేతికి వచ్చిన సొయా పూర్తిగా మునిగి మురిగి పోయింది. సుమారు ఈ గ్రామల్లో 20వేల ఎకరాలు నష్టం జరిగిందని బాధితులకు ఆవేదన వ్యక్తం చేసారన్నారు.రైతుల పేరు తో ప్రకటనలు తప్ప ప్రభుత్వ అధికారులకు రాజకీయ నాయకులకు చేతులు రావడం లేదని దుయ్య బట్టారు.రెండు రోజుల నుంచి తక్షణ సహాయం ప్రభుత్వం అందక పోవడం దారుణం అన్నారు. గ్రామల్లో అవసరమైనటువంటి నిత్యవసర వస్తువులను హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రజల కు అంటూ వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంటలకు బీమా ను వర్తించే విదంగా ఆదేశాలు ఇచ్చి ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు.సర్వం కోల్పోయిన కంద కుర్తి లో ప్రతి వారికి పది లక్షలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నీటితో మునిగిన ఇండ్లను క్లిన్ చేయడానికి అధికారులు సహాయం చేయాలనీ, అంటూ వ్యాధులు రాకుండా షానిటేషన్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో AIPKMS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర



సహాయ కార్యదర్శి బి దేవరాం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, జిల్లా అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, మాస్ లైన్ రూరల్ సంయుక్త జిల్లా నాయకులు ఆర్ రమేష్, పి రాజేశ్వర్, రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శి షేక్ నసీర్, ఉపాధ్యక్షులు ఒడ్డెన్న, మాజీ సర్పంచ్ గోజ్జ రమేష్, రైతు నాయకులు సాయ రెడ్డి, బాజీరావ్, రమేష్ ,సుల్తాన్, సాయులు, గోపాల్, పోశెట్టి, జబ్బార్, పోశెట్టి, తరుణ్, రవి,లక్ష్మణ్,రాములు, ఖలీల్, ఇస్మాయిల్, రైతులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

## - బిజెపి

**సూర్య- బిక్కనూర్**

నాలుగు రోజుల క్రితం కురి సిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున



చెల్లించాలని, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుల బృంద సభ్యులు మండలంలో అంతంపల్లి రామేశ్వరపల్లి,లక్ష్మీదేవునిపల్లి గ్రామాలలో పర్యటించి వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పంట నష్టం పోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరి చారాన్ని వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి, వాటిమీది గంగారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజు,రవీందర్ రెడ్డి,గంగారెడ్డి,రాజయ్య,లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి,సంపత్ రెడ్డి, తిరుమలేష్,సాయిరెడ్డి ఎన్ నరేందర్ రెడ్డి,మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి,పున్న భూపతి వెంకటరెడ్డి,రాజిరెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

## - సిఐ అశోక్

**సూర్య బాన్సువాడ రూరల్.**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బాన్సువాడ టౌన్ సీఐ యం.అశోక్ మండప నిర్వాహకులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు



చర్యలు చేపట్టామని తెలిపారు.ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పండుగ సజావుగా సాగేందుకు పలు సూచనలు చేశారు.మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని,ఎలక్ట్రిక్ వైర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుకోని సంఘటన జరిగితే వెంటనే స్పందిం చేందుకు పోలీస్, మున్సిపల్,విద్యుత్ తదితర శాఖల నంబర్లు ఉంచు కోవా లన్నారు.భక్తుల రద్దీని నియంత్రించడాని కి,మహిళల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లుచేయాలన్నారు.పోలీసుల సూచనలను మండపాల వద్ద ప్రముఖంగా ప్రదర్శించాలని సూచించారు.ప్రతి మండపం వద్ద కనీసం ఒక సీసీటీవీ కెమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.ఫేక్ వార్తలు, విద్వేషపూరిత పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని, ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి సహకరించాలన్నారు.డీజే వాడకం పూర్తిగా నిషేధం, భక్తి గీతాలు మాత్రమే వినిపించా లన్నారు.పోలీసులు పంపిన ఆన్‌లైన్ లింక్‌లో మండప వివరాలు, విగ్రహఎత్తు,నిమజ్జ నం తేదీ, ప్రాంతం వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలనిసూచించారు.ఈ వివరాల ఆధారంగా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ప్రణాళిక లు సిద్ధం చేస్తామని సీఐ అశోక్ తెలిపారు.

# మండలంలో ప్రత్యేక వైద్య శిబిరాలు

## - మండల వైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**

మండలంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు



చేసి, జ్వర బాధితులను గుర్తించి వైద్య సేవలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి హేమీమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సిజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని అన్ని గ్రామాల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో - పెయింటర్ మృతి

**సూర్య మోపాల్**

నిజామాబాద్ నగరంలోని పాలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ తీగలు ప్రమాదకరం గా మారుతున్నా యి. ఇళ్ల మీద నుంచి కరెంట్ తీగలు వెళుండటంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతు న్నారు. నగరంలోని ఐదో టౌన్



పోలీస్ స్టేషన్ పరధిలో గల సీతారాం నగర్ కాలనిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓ ఇంటి పై ఇటీవల అకాల వర్షాలకు, గాలి దుమారంకు విద్యుత్ వైర్లు తెగి ఇంటిపై వేలాడడంతో అది గమనించిన ఓ పెయింటర్ విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.ఈ ఘటన జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కాలనిలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు, పనులు కొనసాగుతున్నాయి. మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన నాందేవ్ (45)సంవత్సరాల వ్యక్తి ఆ ఇంటికి పెయింటింగ్ వేయడానికి వచ్చాడు. అయితే ఇంటిపైన విద్యుత్ తీగలు ఉన్నాయి. నాందేవ్ ప్రమాదవాశాత్తు వాటికి తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎసై గంగాధర్ ఘటన స్థలానికి చేరుకొని పరశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఐదవ రోజు గణేష్ మండపం వద్ద మహా యజ్ఞం

**సూర్య రెంజల్**

వినాయక శరన్న నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు మహెూదర వినాయకుడిగా దర్శనమిస్తూ మండపాలలో గణనాథుడు కొలువై నాడు . ఆదివారం రెంజల్ మండల కేంద్రంలోని కళ్యాణ మండపం వద్ద గల శివాజీ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్ర



మాన్ని వేద పండితుల మంత్రో చ్ఛరణల మధ్య యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తుల అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని శ్రీ రామ మంది ర్ గణేష్ మండలి వద్ద మరియు తంబళ్ల పేటలోని గణేష్ మండపాల వద్ద అన్నప్ర సాధన వితరణ కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామా లలో కూడా గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాకులు, మహిళలు, యువతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఐకెపి సీసీలు బదిలీ

**సూర్య వేల్పూర్**

ఇందిరా క్రాంతి పథకం లో పనిచేసిన కమ్యూనిటీ కోఆర్డినేటర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా వేల్పూర్ మండలంలో పనిచేస్తున్న ఏడెల్లి రవికుమార్ కమ్మర్పల్లి, వరలక్ష్మికి ఆర్మూర్, ప్రకాశం ఆర్మూర్ ,ప్రవీణ్ ఆర్మూర్ కు



బదిలీ అయ్యారు. 10 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా పనిచేసిన వారికి బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది అదేవిధంగా కొత్తగా వేల్పూర్ మండలానికి సీసీలుగా పడగలకు సరళ పచ్చల నాడు కూడా కు రాజమణి లక్కోరకు లక్ష్మి మోతే కు సునీత లను కేటాయించారు నేడు మొదలైన స్థానాలకు రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సివిల్ ప్రొటెక్షన్ న్యాయ సేవ విభాగంజిల్లా చైర్మన్ గా రత్నగిరిపల్లి రంజాన్

**- ప్రజాసేవ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతా - కామారెడ్డి జిల్లా చైర్మన్ మహమ్మద్ రంజాన్**

**సూర్య కామారెడ్డి టౌన్**

సివిల్ ప్రొటక్షన్ న్యాయ సేవ సంస్థ కామారెడ్డి జిల్లా చైర్మన్ గా రత్నగిరిపల్లి మహమ్మద్ రంజాన్ నియామకం చేశారు. చైర్మన్ గా నియామకమైన సందర్భంగా మహమ్మద్ రంజాన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పోలీస్ , రెవిన్యూ, సివిల్, భూమి సమస్యలు ఇతర ముఖ్యమైన శాఖలలో ప్రజా సమస్యల కోసం, పనుల పరిష్కారానికి పోరాడుతానని పేద ప్రజల కార్మికుల కోసం కృషి చేస్తానని మహమ్మద్ రంజాన్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుబంధ సంస్థ అయిన ఈ సంస్థకు జిల్లా



చైర్మన్ గా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు అబ్దుల్ కరీం, రాష్ట్ర అధ్యక్షులు చాంద్ భాయ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బాధితులకు అండగా నిలుస్తానని వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలను కలిసి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బాధితులు ఎవరైనా సరే తమ సంస్థను నేరుగా సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా తాను కృషి చేస్తానని తన వద్దకు వస్తే వారిని నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్లి తగిన న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలకు ఎవరికైనా సమస్యలు ఉంటే 7075879020 కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ రామేశ్వర పల్లి మాజీ సర్పంచ్ నాగరాజ్ తో పాటు వారి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ బాబు నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడు

**- ఎంఈఓ నాగయ్య**

**సూర్య బోధన్**



ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న పరుచూరి నగేష్ బాబు నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయుడని బోధన్ మండల ఎంఈఓ నాగయ్య అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసి) గణిత ఉపాధ్యాయులు పరుచూరి నగేష్ బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నగేష్ బాబు పనిపట్ల నిబద్ధతగల వ్యక్తి అని, క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు. ఏనాడు కూడా ఆయన సమయపాలన విస్మరించకుండా విధులకు ఖచ్చితంగా హాజరయ్యేవారని అన్నారు. విద్యార్థులకు సులభమైన రీతిలో గణితం బోధించడమే కాకుండా ఉపాధ్యాయుల సమస్యలపై కూడా అదే స్థాయిలో ఆయన పరిష్కరించిన ఘనత ఉందని అన్నారు. ఆయన క్రమశిక్షణ నేటితరం ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పూదోట రవికిరణ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి నగేష్ బాబు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జేసీ హైస్కూల్ హెచ్ఎం బాలచంద్రం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ కుమార్, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు ఎంబెల్లి శంకర్, మోహన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకృష్ణ, జేఏసీ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రెడా మహాగణపతి ఘనంగా మొదటి వార్షికోత్సవం నిమజ్జన ఊరేగింపు ప్రారంభం

**సూర్య కామారెడ్డి టౌన్**



క్రెడా ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనోత్సవం వేడుకల్లో భాగంగా ఆదివారం రోజున ఐదు రోజులు ఘనంగా పూజలు అందుకున్న ఘనపయ్యను నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఘనపయ్యను కదిలించారు. అనంతరం లడ్డువేల పాటలో లక్ష రూపాయలకు లడ్డు పోయినటువంటి క్రెడా గణపతి లడ్డు ఈ లడ్డు , వేలంపాటలో క్రెడా సభ్యులు గిరిధర్ నాయుడు,మహేష్ గౌడ్.. దక్కించుకున్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మినర్సాగౌడ్, దేవదాస్ రాజలింగము,,రా చందర్ నాయక్,,సతీష్ గౌడ్, శంకర్ గౌడ్,రమేష్ గౌడ్,దేవ సేన పటేల్, రామ్ రెడ్డి రాధాకృష్ణను, రాజకుమార్ ప్రేమ్ నాయక్, శ్రీనివాస్ సంజీవరెడ్డి, తదితరులు భారీ మొత్తంలో పాల్గొనడం జరిగింది ఘనంగా నిమజ్జనం జరిగింది. ప్రతి సంవత్సరం ఇలానే జరుపుతాన్ని మొదటి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి కృప కలగాలని కోరుకున్నారు. ఊరేగింపులో భాగంగా క్రీడా సభ్యులు నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుతో గణనాధుని నిమజ్జనానికి ఊరేగింపు నిర్వహించి అనంతరం గణనాథుని నిమజ్జనం చేశారు.



## బోధన్‌లో...ఆలయ వార్షికోత్సవం

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలో 01వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ మరిగమ్మ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అమ్మవారి పూజ కార్యక్రమం జరుగుతుందని, తరువాత మద్యాహ్నం 1 గంటలకు, అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కావున గ్రామ ప్రజలు, గ్రామ కమిటీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అరుంధతీయ గణేష్ మండలి సభ్యులు, కుల పెద్దలు, అరుంధతీ కాలనీ వాసులు సూచించారు.

## 2న నాగిరెడ్డి పేట లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో ఈ నెల 2న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, ఎల్లారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి లు హాజరుకానునట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య మాట్లాడుతూ.. స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో ఈ నెల 2న నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనం గోపాల్ పెట్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మోతే శీను, దుర్గారెడ్డి, రాజిరెడ్డి, హనుమంత్ రెడ్డి, వంశీకృష్ణ గౌడ్, సంతోష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## మంజీరా నదిలో గణేష్ నిమజ్జనం

**- సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి కుటుంబాలతో కలిసి నిమజ్జనం**

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తమ కుటుంబాలతో కలిసి మంజీరా నదిలో గణేష్ నిమజ్జనం చేశారు. సాలూర మండలం పరిధిలోని నదితీరంలో ఈ కార్యక్రమం జరిగింది. భక్తిశ్రద్ధలతో గణేశుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం, సంప్రదాయబద్ధంగా గణేశుని విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, పోలీసు అధికారుల కుటుంబాల ఆధ్వర్యంలో జరిగింది.

## రాకపోకలు పునరుద్ధరణ

**- దెబ్బతిన్న పంట పొలాలు**

**- ఆనవాళ్లను కోల్పోయిన రహదారులు**

**సూర్య- నవీపేట్**



అల్పపీడన ప్రభావంతో ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో పరివాహక ప్రాంతాలైన మిట్టాపూర్, అల్జాపూర్, నందిగాం, బినోల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. గోదావరి నది ఉధృతి తగ్గి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా 5 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు వదులుతుండడంతో. పరివాహక గ్రామాలు తేరుకుంటున్నాయి. ఆనవాళ్లను కోల్పోయిన రహదారులు, పంట పొలాలు ముంపు నుంచి బయటపడుతున్నాయి. భారీ వర్షాలు అన్నదాతకు తీరని వేదన మిగిల్చాయి. వేల ఎకరాలలో పంట పొలాలు, రహదారులు పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. కొన్నిచోట్ల ముంపు నీరు తగ్గిన పొలాల్లో వరి దుబ్బలు కుళ్లిపోయాయి. దెబ్బతిన్న పంట పొలాలు, రహదారులను ప్రభుత్వ అధికారులు పరిశీలించి రహదారులకు మరమ్మత్తులు చేపట్టి, పంట నష్టం పై అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూడాలని గ్రామస్తులు, రైతులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఆనవాళ్లను కోల్పోయిన అల్జాపూర్ రహదారి.

## తల్లికి తలకొరివి పెట్టిన తనయ

**సూర్య వేల్పూర్**



కొడుకులు లేని ఆ తల్లికి కూతురే అన్ని తానే అయ్యి తలకోరివి పెట్టింది. ఈ సంఘటన వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాజవ్వ కనకయ్య లకు ఇద్దరూ కూతుళ్లు పెద్ద కూతురు లక్ష్మీ కాగా చిన్న కూతురు అనిత కనకయ్య గతంలోని మరణించడంతో తల్లి రాజవ్వ వీరిద్దరిని పెంచి పోషించింది. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబం కావడంతో ఎన్నో కష్టనష్టాలను కోర్చుకుంటూ ఇద్దరికీ వివాహం చేసింది. చివరికి రాజవ్వ మరణించడంతో కుమారుడు లేకపోవడంతో చిన్న కూతురు అనిత తల్లికి తలకోరివి పెట్టింది. ఈ దృశ్యం అందర్నీ కలిసివేసింది.

## శ్రీ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహాగణపతి హెూమం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మునిసిపల్ పరిధిలోని దేవుని పల్లిలోని విద్యుత్ నగర్ కాలనీ లోని శ్రీ గణేష్ మండలి మండపం వద్ద ఆదివారం వినాయక నవరాత్రి లో భాగంగా అర్చకులు ప్రసాద్ అధ్వర్యంలో గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో విద్యుత్ నగర్ కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెూమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కాలనీ వాసులు తధితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరసనకు ప్రయత్నించిన మహిళా మోర్చా నేతలకు పోలీసులు గృహనిర్బంధం

**సూర్య రాజంపేట**



ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై బీహార్‌లో కాంగ్రెస్ నాయకులు చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నాంపల్లి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించాలనుకున్నారు. అయితే పోలీసులు రాష్ట్ర మహిళా మోర్చా నాయకులను ఇంటి వద్దే నిర్బంధించారు. ఇటీవల రాహుల్ గాంధీ సభలో ప్రధాని మోదీ తల్లిని అవమానించే నినాదాలు వినిపించడం దేశ సంస్కృతికి, తల్లిని గౌరవించే విలువలకు ద్రోహమని మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంధ్య బాలరాజ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయాలు చేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు..

# విద్యుత్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**- ఎస్ ఐ రంజిత్**

**సూర్య కామారెడ్డి టౌన్**

విద్యుత్ నగర్ కాలనీ లో శ్రీ వరసిద్ధి వినాయక సిండికేట్ వారు స్థానిక 34 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల సుజిత భరత్,12వ వార్డు మాజీ కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి సహకారంతో దేవునిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ SI రంజిత్ చేతుల మీదుగా సీసీ కెమెరా లు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో SI రంజిత్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అని వాటిని



ఎల్లప్పుడు కాపాడుకుని జాగ్రత్తగా కాలనీ వాసులు కలిసిమెలిసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ,వరసిద్ధి వినాయక సిండికేట్ సభ్యులు (కాలనీ వాసులు) అతిథులు ఐన SI రంజిత్ ఆకుల భరత్,కాసర్ల స్వామి ,రజినీకాంత్, రమణ లను సన్మానించడం జరిగింది.ఈరోజు కాలనీ లో వరసిద్ధి వినాయక సిండికేట్ గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిండికేట్ సభ్యులు రమణ,గిరి,శ్రీరామ్,చంద్రశేఖర్,విజయ్,నరేష్,అనిల్,చంద్రయ్య,నవీన్,రాజకిషన్,వీరయ్య,శివరాం,శ్రీనివాస్,రాజు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారీ వర్షాల నేపథ్యంలో మల్లారెడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి వరదల్లో గల్లంతయి శనివారమైన మృతదేహం లభమైనట్లు పోలీసులు తెలిపారు.తేదీ 27. నాడు ఉదయం చిన్న మల్లా రెడ్డి గ్రామానికి చెందిన వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే కరివేపాల బాలరాజు తండ్రి బాలరాజు వయసు (50) సంవత్సరాలు అను వ్యక్తి తన యొక్క ఇంటి నుంచి బయటికి వచ్చి నాడు, అప్పటి నుంచి అతను కనిపించటం లేదు, అతని యొక్క మృతదేహం నిన్న సాయంత్రం జి.ఆర్ కాలనీ సమీపంలో కాలువలో కనిపించినది. అతను వరద నీటిలో కొట్టుకుపోయి మరణించినట్టుగా అతని యొక్క భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. శివాని పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు ఉపయోగించినట్లు పోలీసులు తెలిపారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య- నవీపేట్**



భారీ వర్షాల కారణంగా గోదావరి నది పరివాహక ప్రాంతాలైన మిట్టపూర్, అల్జాపూర్ గ్రామాలతో పాటు మిగతా ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయను న్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ ఆదివారం తెలిపినారు. ఆయన మాట్లాడుతూ. అకాల వర్షాలతో అన్నదాతలు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నందున జన్మదిన వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉండాలని మేడపాటి ప్రకాశ్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు.

## రాజంపేట మండలంలో జిల్లా కలెక్టర్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదివారం పర్యటించారు. ఇటీవల వరుస వర్షాల కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూసిన నేపథ్యంలో కలెక్టర్ అధికారులు వెంటనే నష్ట వివరాలను సేకరించి రైతులకు తక్షణమే పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరుగొండ రహదారి మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ల వివరాలు సేకరించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఇనాంతండా రోడ్డుపనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీణ. ప్రత్యేక అధికారి అవర్ల. స్థానిక ఎంపీడీవో బాలకృష్ణ. తాసిల్దార్ జానకి. ఎస్ఐ దత్తాత్రేయ గౌడ్ వ్యవసాయ శాఖ ఆర్ఎంపి అధికారులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక అశోక్ నగర్ ప్రాంతంలో శ్రీ సిద్ధి వినాయక అశోక్ నగర్ గణేష్ మండల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు ఈ సందర్భంగాకాలనీవా సులు తో పాటు ప్రముఖులు, మహిళలు చిన్నారులు అందరూ పాల్గొని రెండో వార్షికోత్సవము విజయవంతంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాల తీసుకొని వారి ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండప నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పంట నష్టం వివరాలు సేకరణ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో మొన్న కురిసిన అకాల వర్షాలకు పోల్కంపేట్ చౌదరి చెరువుకు గండిపడి రైతుల పంట నష్టం జరగడంతో ఆదివారం ఏఈఓ రాకేష్ కన్నాపూర్ గ్రామ శివారులో క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలు సర్వే నంబర్ల వారిగా సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌదరి చెరువు కింద కన్నాపూర్ రైతు పంట పొలాల్లో వరి పైరు కనిపించకుండా ఇసుక మెటలు పెట్టడం జరిగిందన్నారు.నష్ట పోయిన ప్రతి రైతు వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు.వీరి వెంట కన్నాపూర్ గ్రామ రైతులు ఉన్నారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన సీఐ

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండల కేంద్రంలోని శ్రీ సాయినాథ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎల్లారెడ్డి సీఐ రాజిరెడ్డి స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండప నిర్వహకులు సీఐ ఎస్సై లను శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలని నవరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని, ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర శాంతియుతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

## జిల్లాలో భారీ వర్షాలు తస్మాత్ జాగ్రత్త జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సెప్టెంబర్ 2 వ తేదీ నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున జిల్లాలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## ఘనంగా గురు చరిత్ర పారాయణం.. గణపతి హోమం

**సూర్య బాన్సువాడ రూరల్.**



బాన్సువాడ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. గురు చరిత్ర 53 అధ్యాయాల పారాయణం, సామూహిక గణపతి హోమం ఘనంగా నిర్వహి ంచారు.ఉదయం ప్రారంభమైన గణపతి హోమం సాయంత్రం వరకు కొనసాగింది. 22 జంటలు గణపతి హోమంలో పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విశేష భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. హోమం అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా, వందలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక తృప్తిపొం దారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటి సంతోష్, రతికంటి ప్రవీణ్, బెజగం వినయ్,పాత రాజు, బాక శ్రీనివాస్, చిదుర సుధాకర్, మోటమర్రి నాగరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లింగంపేట్ మండలానికి 100 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ డిమాండ్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలో మొన్న కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు.ఆయన ఆదివారం సిపిఎం జిల్లా బృందంతో కలిసి పోల్కంపేట్ గ్రామాన్ని సందర్శించి చౌదరి చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలకు మండలంలో చెరువులు,కుంటలు, రోడ్లు,తెగిపోయి రైతుల పంట పొలాల్లో ఇసుక మట్టి దిబ్బలు పెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,వేల రూపాయలు ఇవ్వాలని పేర్కొన్నారు.రోడ్లు, చెరువులు,కొట్టుకపోయి మండలంలో భారీ నష్టం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి అత్యవసర నిధి నుండి మండలానికి 100 కోట్ల నిధులు కేటాయించాలన్నారు.దీనికి జిల్లా నాయకులు కృషి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే రైతుల బాధలను దృష్టిలో పెట్టుకొని మండలం అభివృద్ధి కొరకు నిధులు తీసుకురావాలని కోరారు.పోల్కంపేట్,కన్నాపూర్ గ్రామాలు భారీగా నష్టపోయాయన్నారు.మండలంలో 30 గ్రామాలకు పైగా వర్షం కారణంగా దెబ్బతిన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

**- రాష్ట్ర హ్యూమన్ రైట్స్ సలహాదారులు కేతు రమణారెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**

అన్ని దానాల్లోకెల్లా అన్నదా నం గొప్పదని రాష్ట్ర హ్యూ మన్ రైట్స్ సలహాదా రు కేతు రమణారెడ్డి అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డిలోని వెన్నెల యూత్ క్లబ్ 22 వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, అడ్వకేట్ ఈక శ్రీనివాస్ రావు,వెన్నెల యూత్ క్లబ్ సభ్యులు టి. రఘు, కె. అశోక్, అర్. నవీన్, ఎం. హరీష్, టి. బద్రి, జి. నవీన్, ఎం. యస్వంత్ రెడ్డి. టి. భారత్, టి. సతీష్,. కె. రాము తదితరులు పాల్గొన్నారు.

